నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

బడి వయస్సు పిల్లలంతా బడిలోనే ఉండాలి

– అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎన్.బుల్లిరాణి

పిఠాపురం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా... మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక భగత్ సింగ్ నగర్ (యానాదుల కాలనీ) లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బుల్లి రాణి మాట్లాడుతూ... 14 సంవత్సరాల లోపు బాల బాలికలు అందరూ బడిలోనే ఉండాలని, పిల్లలతో పనులు చేయించరాదని తెలిపారు . చదువుకోవడం ద్వారా పిల్లల భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని, ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు పాఠశాల విద్యార్థుల కోసం అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రామికుల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ్ పథకం అమలు చేస్తుందని, భవన ఇతర నిర్మాణాల్లో పనిచేసే కార్మికులు కూడా తమ పేర్లు కార్మిక శాఖ వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. తద్వారా కార్మిక శాఖ ద్వారా అమలు చేసే పథకాలు పొందవచ్చు అన్నారు. ఈ సదస్సులో న్యాయవాదులు అనిశెట్టి కాశీ విశ్వనాథరెడ్డి, గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు మాట్లాడుతూ... 12వ అదనపు జిల్లా జడ్జి ఎ. వాసంతి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడి వయసు పిల్లలు వీధి బాలలుగా, భిక్షాటనలో, చెత్త సేకరించే పనులలో, ప్రమాదకర పనుల్లో ఉంటే వారి విలువైన బాల్యం కోల్పోయి తద్వారా చెడు వ్యసనాలకు బానిసలై సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా బడి వయసు పిల్లలు భిక్షాటనలో, వీధి బాలలుగా, ప్రమాదకర పనుల్లో ఉండకుండా పాఠశాలలో చదువుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకర పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

- **10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు**
- **విలాసాలకు, జల్సాలకు ప్రభుత్వ ధనం దోపిడీ... 19,800 కోట్ల ధనం వృధా**
- **లిక్కర్, సాండ్, ప్రాజెక్టులు తదితరాలతో 8.23 లక్షల కోట్లు లూటీ**
- **రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చంద్రబాబు ప్రజల ముందు పెడితే తప్పేంటి?**
- **సంక్షేమాలు ఇవ్వను అని చంద్రబాబు ఏరోజూ చెప్పలేదు**
- **సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగమే పెన్షన్లు, ఉచిత గ్యాస్**
- **బాబు, లోకేష్ కృషితో 20 ప్రముఖ కంపెనీలు 6.33 లక్షల కోట్లకు పైబడి పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి**
- **మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్‌ఎన్ వర్మ**

కాకినాడ, మేజర్‌న్యూస్ : గత ఐదేళ్లలోని వైసీపీ పాలనలో అప్పటి సీఎం జగన్ చెత్త నిర్ణయాలతో 10 లక్షల కోట్లు వృధా చేయడమే కాకుండా దానికి సంబంధించి ఏడాదికి 71 వేల రూపాయలు వడ్డీలు కడుతూ మొత్తం ఒక లక్షా 40 వేల కోట్లను చెల్లించాల్సి వస్తుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. జగన్ అవగాహన లేని పాలన, నిధులు వృధాపై సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించి చెప్పారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని వర్మ వివరించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వర్మ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చెప్పిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ సీఎంగా పని చేసిన జగన్ ఆర్థిక అక్రమాలు చేసి లెక్కలు లేకుండా నిధులు దుర్వినియోగం చేశారన్నారు. దానికి సంబంధించి గత నాలుగు నెలలుగా లెక్కలు వేయడంతో విస్తుబోయిన నిజాలు బయటికి వచ్చాయని దాన్ని చంద్రబాబు బహిర్గతం చేశారన్నారు. గడిచిన ఎనిమిది నెలల్లో రాష్ట్ర ప్రగతి పథంలో ముందుందని దానికి అనుగుణంగా ప్రణాళికంగా సీఎం చంద్రబాబు గృహప్రకల్పన చేశారన్నారు. జగన్ హయాంలో 1లక్షా 46 వేల కోట్లను సంక్షేమ కార్యక్రమాలకు చెల్లించాల్సిన నిధులను ఆపివేశారని అలాగే 19 వేల కోట్ల ధనం వృధాగా ఖర్చు చేశారని తెలిపారు. ఎనిమిది లక్షల 27 వేల కోట్లను దోచేయగా ఎస్సీ, ఎస్టీ నిధులను దారి మళ్లించారన్నారు. జగన్ చేసిన అప్పులు ఎఫ్ఆర్‌బిఎం పరిధి దాటడంతో అప్పు తీసుకురాని పరిస్థితితో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారంటూ జగన్‌పై వర్మ మండిపడ్డారు. సంక్షేమ పథకాలు ఏమీ ఆగలేదని, అన్ని సకాలంలోనే కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. జగన్ అవినీతి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు రాకపోగా పారిశ్రామికవేత్తలు పారిపోయారన్నారు. రాష్ట్రానికి త్వరలోనే ఆరు లక్షల ముప్పై వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని తద్వారా మూడు లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. జగన్ 19 వేల కోట్ల ధనం వృధా చేయడం అతని చేతకాని పాలనకు నిదర్శనమన్నారు. జగన్ చేసిన మోసాన్ని చంద్రబాబు నిజాయితీగా ప్రజలకు తెలియజేశారన్నారు. కూటమి ప్రభుత్వం హామీలైన గ్యాస్ సబ్సిడీ అమలు చేసామని, ఉగాది నుంచి ఉచిత బస్సు ప్రయాణం, డీఎస్సీకి త్వరలోనే రూపకల్పన చేస్తామని వర్మ చెప్పారు. వైసీపీ నేతలు ఎవరైనా తనతో చర్చలకు వస్తే జగన్ అక్రమాలు నిరూపించడానికి సిద్ధమని వర్మ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మడికి సన్యాసిరావు, ఏ.శివ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై పవన్ కళ్యాణ్ పీఎస్ సమీక్ష

పిఠాపురం, మేజర్ న్యూస్ : 2025 మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పీఎస్ మధుసూదన్ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమావేశపు మందిరము నందు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి, దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ ఉప కమిషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. 24 ఫిబ్రవరి 2025 వ తేదీ సోమవారం నుండి ది: 28 ఫిబ్రవరి 2025 వ తేదీ శుక్రవారం వరకు కళ్యాణోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. 24వ తేదీ సోమవారం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం,26వ తేదీ బుధవారం మహాశివరాత్రి, 27వ తేదీ గురువారం రథోత్సవం, 28 వ తేదీన శుక్రవారం తెప్పోత్సవము మరియు శ్రీ పుష్పోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు, శాఖల సమన్వయంతో చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

హరిహర సదన్ రూమ్‌కి రూ.5,01,011లు విరాళం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో వసతి గృహాల్లో ఒకటిగా ఉన్న హరిహర సదన్ రూమ్‌కి డొనేషన్ స్కీము నిమిత్తము సికింద్రాబాద్ (నేరెడ్మెట్, మల్కాజ్గిరి మండలం) కు వాస్తవ్యులు చేకొండ నరేష్ బాబు, చేకొండ విజయ, చేకొండ రంజితా, చేకొండ వినిత కుటుంబసభ్యులు రూ.5,01,011లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు అందజేశారు.

మాఘమాసం సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జె.కొత్తూరు గ్రామ శివారు వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయం నందు మాఘమాసం సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నేతృత్వంలో మడగల పెదకాపు గారు ఈరోజు అన్నదాన కార్యక్రమానికి విరాళం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమం గురించి చైర్మన్ చైర్మన్ నకిరెడ్డి శివ మాట్లాడుతూ జె. కొత్తూరు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని మాఘమాసం సందర్భంగా ప్రారంభించుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చు దాతలు 9666971 585. సంప్రదించవలసిందిగా కోరారు. కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె కొత్తూరు ఆలయ కమిటీ సభ్యులు కడప వెంకటరావు చింతల బాబురావు మోటార్ వెంకటరమణ గంట కామరాజు బద్ది సురేష్ 'తదితర భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఇంకా 'వైకాపా' మైకంలోనే అధికారులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పనులకు తెలుగుదేశం పార్టీ నిధులు విడుదల చేస్తే ఇంకా కొంతమంది అధికారులు వైసీపీ మైకంలోనే పనిచేస్తున్నారని టిడిపి రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్‌బాబు శుక్రవారం విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రంపచోడవరం మండలంలో అభివృద్ధి పనులకు నిధులు తెలుగుదేశం పార్టీ విడుదల చేస్తే స్థానిక ప్రజా ప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలియకుండా పనులు ప్రారంభించి వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన పనులని చెప్పడం ఎంతవరకు సబబు అని సంబంధిత అధికారులపై టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు మండిపడ్డారు. పంచాయతీరాజ్, ఇతర ఇంజనీరింగ్ శాఖలు ద్వారా క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులతో పనులు ప్రారంభించి తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయ కులకు తెలియజేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశ్నించగా తనకు తెలియకుండానే పనులు ప్రారంభించారని కారం సురేష్‌బాబు తెలియజేస్తూ పైస్థాయి నుండి తనకు తెలిస్తే క్షేత్రస్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత నాయకులకు తెలియజేసి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అయితే సంబంధిత అధికారులు తనకు తెలియజేయలేదని క్షేత్రస్థాయిలో అడిగిన నాయకుల సమాధానానికి అధిష్టానం దగ్గరికి తీసుకువెళ్లి వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు ఇంకా వైసీపీ మైకంలో ఉన్నారని పార్టీ అధిష్టానానికి తెలియజేయడం జరుగుతుందన్నారు.

జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ నిర్వహణకు ప్రత్యేక కమిటీలు

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం వేదికగా ఫిబ్రవరి 15 నుండి 28వ తేదీ వరకూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు అంశాల వారీగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో ఫిబ్రవరి 15 నుండి 28 వరకూ స్థానిక డిఎస్ఏ స్టేడియంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా అంశాలవారీగా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, సిపిఓ, డిఎస్డిఓలు సభ్యులుగా ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ, వివిధ ఉప కమిటీల సహకారంతో టోర్నమెంట్ నిర్వహణ అన్ని అంశాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా ఆర్డిఓ, కాకినాడ, ఎడిసి-కెఎంసి, జిల్లా ఉపాధి అధికారి, డిటిసి సభ్యులుగా లాజిస్టిక్ కమిటీ పనిచేస్తుందన్నారు. అలాగే డిటిసి నేతృత్వంలో ట్రాన్స్ పోర్ట్, రిసెప్షన్ కమిటీ క్రీడాకారులకు స్వాగతం, రవాణా, బస సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. డిడి-గ్రౌండ్ వాటర్ నేతృత్వంలో రిజిస్ట్రేషన్ కమిటీ పాల్గొనేందుకు వచ్చిన టీముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించి వారికి అవసరమైన ఏర్పాట్ల కోసం మిగిలిన సబ్ కమిటీలకు సూచించాలన్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్-డియం నేతృత్వంలో ఫుట్ కమిటీ క్రీడాకారులకు ఆహార ఏర్పాట్లను, కాకినాడ ఆర్డిఓ నేతృత్వంలోని అకామిడేషన్ కమిటీ క్రీడాకారులకు బస ఏర్పాట్లను, ఏపిసి-సమగ్రశిక్ష నేతృత్వంలో టెక్నికల్ కమిటీ పోటీల నిర్వహణకు సంబంధించిన సాంకేతిక అంశాలను, డిఎంహెచ్ఓ నేతృత్వంలోని మెడికల్ కమిటీ కీడాకారులకు ప్రథమ చికిత్స, ఆంబులెన్స్ సేవలను నిర్వహించాలని ఆదేశించారు. కాకినాడ మున్సిపల్ కమీషన్ సహకారంతో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నేతృత్వంలో వెన్యూ అండ్ సరౌండింగ్స్ ప్రిపరేషన్ కమిటీ క్రీడాప్రాంగణాన్ని శోభాయమానంగాను, పరిశుభ్రంగాను తీర్చిదిద్దాలని సూచించారు. క్రీడాకారులకు ట్రోఫీలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలను పెద్దాపురం-ఆర్డిఓ నేతృత్వంలో సెరిమోనియల్ కమిటీ, క్రీడా పోటీలకు సంబంధించిన సమాచారంపై నిర్వహణకు ముందు, పోటీల తేదీలలోను మీడియా ద్వారా ప్రాంతీయ, జాతీయస్థాయిలో విస్తృత ప్రచారాన్ని డిపిఆర్ఓ నేతృత్వంలో ప్రెస్ అండ్ మీడియా కమిటీ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే జిల్లా హాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అధికారి నేతృత్వంలో పబ్లిసిటీ కమిటీ, డిఈఓ నేతృత్వంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ ఆయా అంశాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన నిధులు, నిధులు సమకూర్చేందుకు సంసిద్ధత తెలిపిన స్పాన్సర్ సంస్థలు తదితర అంశాలపై కొత్తగా ఏర్పాటుచేసిన కమిటీలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిఎస్డిఓ బి.శ్రీనివాస కుమార్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఆర్.అండ్.బి ఎస్ఈ జె.కాంతు, డిఎంహెచ్ఓ నరశింహనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్య ఎంఎస్సీ విద్యార్థులకు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ విద్యార్థులు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య కళాశాలలో ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ చదువుతున్న విద్యార్థులు మైక్రో బయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా వారిచే అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారు. మైక్రో బయాలజీ ప్రథమ, ద్వితీయ సెమిస్టర్స్ లో అత్యధిక మార్కులు సాధించిన కే హేమ ప్రియ, పి మణి భార్గవి 9.3 గ్రేడ్ పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలోనూ, యూ రోషిని, వై యామిని 9.02 గ్రేడ్ పాయింట్లతో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎం బి ఎస్ ఐ స్టేట్ ప్రెసిడెంట్ మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రీసెర్చ్ డెవలప్మెంట్ డీన్ ప్రొఫెసర్ జి నరసింహ అకడమిక్ ఎక్సలెన్సు అవార్డులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, చదువుతోపాటు పరిశోధనకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, మైక్రో బయాలజీ డీన్ వి అనిల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

జాతీయ సదస్సుకి గౌరీ నాయుడుకి ఆహ్వానం

– తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలపై ప్రత్యేక ప్రసంగం

కాకినాడ, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ కేంద్రీయ హిందీ సంస్థాన్ మరియు సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల సంయుక్త నిర్వహణలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న నేషనల్ సెమినార్ కి రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, పిఠాపురంరచయత డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఫిబ్రవరి 3, 4 తేదీలలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు యువ సాహితీవేత్త గౌరీ నాయుడు తెలిపారు. తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య కృషి అనే అంశంపై ప్రసంగం చేసి, పత్ర సమర్పణ చేస్తారు. సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, నేషనల్ కాన్ఫరెన్స్ కన్వీనర్ పీ. కె. జయలక్ష్మి, తనను ఆహ్వానించినట్లు గౌరీ నాయుడు తెలియజేశారు. ఇప్పటివరకు గౌరీ నాయుడు సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలపై ముప్పై ఐదు ఇంటర్నేషనల్, నేషనల్ కాన్ఫరెన్స్ లలో ప్రసంగాలు, పత్ర సమర్పణలు చేశానని పేర్కొన్నారు. ఈ జాతీయ సదస్సులో గౌరీ నాయుడు అభ్యుదయ గీతాలను కూడా ఆలపిస్తారు. ఈ సదస్సుకి తనను ప్రత్యేకంగా ఆహ్వానించిన సదస్సు నిర్వాహకులకు, కళాశాల అధ్యాపక బృందానికి గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుప్రసిద్ధ తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలైన విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ్ రచనలపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకి గౌరీనాయుడికి ఆహ్వానం రావడం పట్ల వివిధ సాహితీ సంస్థల కార్యవర్గ సభ్యులు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం మా సంస్థకు చాలా గర్వకారణంగా ఉందని రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలుపై పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలి

- **పిఠాపురం నుండే అడుగుతున్నా... ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడ ?**
- **మాజీ ఎంపీ, వైఎస్ఆర్‌సిపి నాయకులు తలారి రంగయ్య**

పిఠాపురం, మేజర్ న్యూస్ : సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలని, పిఠాపురం నుండే అడుగుతున్నా... ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని మాజీ ఎంపీ వైఎస్ఆర్‌సిపి నాయకులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ప్రశ్నించారు. పిఠాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త వంగా గీత విశ్వనాథ్ తో కలిసి మీడియా సమావేశంలో తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిఠాపురం గడ్డపైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సవాల్ విసురుతున్నానని, మీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని, మీరు మీ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూటిగా అడుగుతున్నా నన్నారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటేసి గెలిపిస్తే కనీసం నియోజకవర్గం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయకపోతే కాలర్ పట్టుకొని అడగండి అని చెప్పిన మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి పనులు చేయడంలో విఫలమయ్యారని, ఇది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఠాపురం నియోజవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కాకినాడే లక్ష్యంగా..

- **కాకినాడ నగరంలో కమిషనర్ భావన పర్యటనలు**
- **నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన**

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ.. కాకినాడ నగరపాలక కమిషనర్ భావన శుక్రవారం తెల్లవారుజాము నుంచి కాకినాడలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతుందనే విషయంపై కమిషనర్ దృష్టిసారించారు. దీనిలో భాగంగా నగరంలోని జీజీహెచ్ ఏరియా రోడ్డు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వీధి, మెయిన్‌రోడ్డు, దేవాలయం వీధిలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ భావన పరిశీలించారు. చెత్త సేకరణ, తరలింపు, వాహనాల పనితీరును గమనించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడి నుంచి 14వ సర్కిల్ కరణంగారి సెంటర్, కృష్ణుడి గుడి వీధి, విశాల్‌మార్ట్ ఏరియాలో పర్యటించారు. ఇక్కడ చెత్తను ఇష్టానుసారంగా పడేస్తున్న మద్యం దుకాణదారుడికి ఫైన్ వేయాలని ఆదేశించారు. డస్ట్‌బిన్లలో మాత్రమే చెత్త వేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్ వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి - ఎఈఆర్వో మరియు తహశీల్దార్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఉభయ గోదావరి జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నియమావళిని పాటించాలని ఎఈఆర్వో మరియు పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసిసి) ఎవరైనా ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. గ్రామాలలో, పట్టణాలలో జాతీయ నాయకులు మినహా, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలని సంబంధిత సిబ్బందిని ఆమె ఆదేశించారు. దీనిలో భాగంగా శుక్రవారం లూథరన్ హైస్కూల్, ఎం.ఆర్ కాలేజి నందు ఏర్పాటు చేసిన 36,37,38,40,41 పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆమె వెంట ఆర్ఐ రమణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ కె.శ్రీరమణి

- వేద ఆశీర్వచనాలు అందజేసిన వేదపండితులు

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీ కె.శ్రీరమణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి,అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసా దశర్మ,ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ, గౌరి,వరహాలు,లోవ,శివ తదితరులు ఉన్నారు.

అధికారుల తీరుపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం సామర్లకోట కౌన్సిల్ సమావేశం

సామర్లకోట,మేజర్న్యూస్: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అజెండాలో పలు అభివృద్ధి అంశాలు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా వాటిని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం జరిగిన జీరో అవర్‌లో వార్డులలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.సి.బి.ఎం సెంటర్ వద్ద హైమాస్ట్ లైట్ స్తంభం ప్రమధకరంగా వుందని,అలాగే కొట్లమ్మ చెరువు గట్టుపై విపరీతంగా ముళ్ళ పొదలు పెరిగిపోవడంతో వాకింగ్ చేసే వాకర్లు ఇబ్బంది పడుతున్నారని 2వ వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ అన్నారు. కుక్కలు విపరీతంగా వుండడం,పలువురు వార్డు ప్రజలపై దాడి చేయడం జరుగుతుందని,కుక్కలను అరికట్టాలని కౌన్సిలర్ స్వయంవరపు వీరభద్రరావు చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.4వ వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని,కొన్ని ప్రాంతాల్లో పగలు విద్యుత్ దీపాలు వెలుగుతూ దర్శానిమిస్తున్నాయన్నారు.విద్యుత్ దీపాలు

స్విచ్ ఆన్‌ఆఫ్ జరిగే టైమర్స్ స్విచ్ సరిగా పని చేయకపోవడంతో సాయంత్రం 4 గంటలకే విద్యుత్ లైట్లు వెలిగి తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఆగిపోతున్నాయని,ఆన్ ఆఫ్ స్విచ్ టైమర్స్ స్విచ్ పై చర్యలు చేపట్టాలని కోరారుఅంతరం ఎన్.ఎఫ్. సీ.ఎల్ చెరువులో చేపలు చనిపోయిన విషయం పై కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు మాట్లాడుతూ చేపలు చనిపోయిన నీటిని ప్రజలకు త్రాగు నీరుగా ఏ విధంగా సరఫరా చేసారని ప్రశ్నించారు.. దీనిపై డీ.ఈ వ్యంగ్యంగా మాట్లాడటంతో చంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు సంబంధించిన అంశం పై అధికారులను వివరణ కోరగా సరైన సమాధానం ఇవ్వకుండా సభ్యులను అవమానించేలా డీ.ఈ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.దీంతో వైసీపీ సభ్యులు అందరూ డీ.ఈ వైఖరిని తప్పుబట్టారు.

అలాగే బుధవారం సంత మార్కెట్‌లో మున్సిపాలిటీ ప్రమేయం లేకుండా వ్యాపారస్తులకు ఇబ్బంది కలిగేలా 2 ట్రాన్స్ఫార్మర్స్ ను ఆయిల్ మిల్లుకు ఏర్పాటు చేస్తున్నారని అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై వైస్‌చైర్మన్ ఉబా జాన్.మొజాస్ మాట్లాడుతూ సంత మార్కెట్‌లో ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు ను వెంటనే నిలుపుదల చేయాలని అధికారులకు సూచించారు.ఇంకా పలు సమస్యలపై సమావేశంలో సభ్యులు చర్చించారు.

పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు బహుకరణ

- బహుకరించిన జనసేన యువనాయకులు రొంగల జయదీప్

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం మండలం పి. తిమ్మాపురం గ్రామం నందు గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం చేసేందుకు స్టీల్ ప్లేట్లు అవసరమై ఉన్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు తిమ్మాపురం గ్రామానికి చెందిన జనసేన యువనాయకుడు, కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ ముఖ్య అనుచరుడు రొంగల జయదీప్ తన ఆర్థిక సాయంతో విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా జయదీప్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 80 మంది విద్యార్థిని విద్యార్థులకు భోజనం చేసేందుకుగాను ప్లేట్లు అందజేయడం ఆనందంగా ఉందని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ నాయకత్వంలో పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానన్నారు. తన గ్రామంలో గల పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు ప్రభుత్వానిక ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలి

- సీనియర్ పాత్రికేయులు వీర్రాజు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని సీనియర్ పాత్రి కేయులు తుపాటి వీర్రాజు అన్నారు. శుక్రవారం గౌరవ అధ్యక్షులు వీర్రాజు, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోరాజవొమ్మంగి గ్రామ శివారు బిల్డింగ్ లోమండల పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పాత్రికేయులు తమ సమస్యలను వివరించారు. అనంతరం నూతన కమిటీని పాత్రికేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా ఆరిపాక సూరిబాబు, ఉపాధ్యక్షుడుగా ఉదయభాను, కార్యదర్శిగా పుట్టా రామరాజు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిగాఈకాశ్రీను బాబు, కోసాధికారిగా పోలిన సత్తిబాబు, కన్వీనర్ గా బొడారపు శ్రీను ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బాలరాజు, దుర్గాప్రసాద్, శివ ప్రసాద్, కృష్ణ తదితరులు ఉన్నారు.

జగ్గంపేటలో భక్తిశ్రద్ధలతో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

- పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ జ్యోతుల మణి,

- ముఖ్యఅతిథిలుగా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,

రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్దగల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పూజలను మావిళ్ళపల్లి రామకృష్ణ వేద పండితులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జ్యోతుల మణి అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజలను పొట్టి రాజేష్ శ్రీవల్లి దంపతులు పీటలపై కూర్చుని భక్తిశ్రద్ధలతో వాసవీ మాతకుఉదయం పంచామృతాభిషేకం ప తాకావిష్కరణతో ప్రారంభించి గణపతి పూజ, నవగ్రహ శాంతి హెూమం, పూర్ణాహుతి, కుంకుమ పూజ, లలిత సహస్రనామం, మహిళలు 108 ఒత్తులతో దీపారాధన నిర్వహించి వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, జీను మణిబాబు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కొత్త బైరవ కృష్ణ, కొత్త రాము, బోండా నూకబాబు, మానేపల్లి వీర్రాజు గుప్తా, పాబోలు స్వామి, మాతం శెట్టి సాయిబాబా, బొండాడ జగన్, బోండా అయ్యప్ప, ముమ్మిడివరపు లలిత్ బాబు, మానేపల్లి రామానుజ, ఎస్ వెంకన్న బాబు, కాకి ఆనందం, బోండా రాంపండు, బోండా కాశి, ఏ ఎస్ ఐ సన్యాసిరావు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు బోండా విజయ మల్లిక అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

డైరీ మరియు క్యాలెండర్లు ఆవిష్కరించిన డీ.ఎం.హెచ్.వో కె.వెంకటేశ్వరావు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీ.ఎం.హెచ్.వో) కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ మరియు క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె. వెంకటేశ్వరావు మాట్లాడుతూ హెల్త్ ఎడ్యుకేటర్ ల పాత్ర ఆరోగ్య శాఖ లో ప్రధానమైనదని ప్రజలలో అనారోగ్యలు రాకుండా ఐఈసి మెటీరియల్ ఉపయోగించి ఆరోగ్య విద్య బోదించడం ద్వారా ఆరోగ్యం మెరుగు పరచ వచ్చని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా విస్తరణాధికారి (డెమో) డా.సత్యకుమార్ నల్లూరి మాట్లాడుతూ మీడియా ఆఫీసర్స్ అందరు అన్నీ ఆరోగ్య కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య సిబ్బందిని ప్రేరణ కలగజేసే విధంగా కృషి చేస్తున్నారని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సుపేరేండెంట్లు సత్యనారాయణ, స్టాలిన్, ఎపిడమలజిస్ట్ సుధీర్, ఎంపిహెచ్ఈవో శ్రీనివాస్, హెచ్ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చలమయ్యను యోగక్షేమాలడిగిన చిలుకూరి..

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : ఏలేశ్వరం మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ చలమయ్య బ్రెయిన్‌కు ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు , ఏలేశ్వరం టౌన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ వారిని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని చిలుకూరి రామ్ కుమార్ కోరారు.

బిక్షాటనలో ఉన్న బాలల గుర్తింపు కొరకు స్పెషల్ డ్రైవ్

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట గూడరాలు వద్ద వీధిబాలల దినోత్సవ వేడుకలు భాగంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి కె.విజయకుమారి సూచనలు మేరకు మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్ వెంకటరావు ఆధ్వర్యంలో , జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, విద్యాశాఖ మరియు కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సామర్లకోట గూడరాలు వద్ద వీధిబాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి బాలలే రేపటి బావి భారత పౌరులుగా తీర్చి దిద్ధు కోవాలన్నారు. బాలలు బడికి వెళ్లి పాఠాలు ,ఆటలు ఆడుకొని ఆనందగా చిన్నారుల బాల్యం సాగిపోవలని ఎన్నో మధుర జ్ఞాపకాలు మిగిల్చేది బాల్యమే అని దీనికి గాను ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టాన్ని ఉపయోగించుకుని 14 సంవత్సరాల లోపు బాలలు అందరూ పాఠశాలలోనే ఉండాలని ఎవరు కూడా పిల్లలను ఉపవయోగించుకుని బిక్షాటన చేస్తూ విధి బాలలు గా ఉండరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగినది. తదుపరి సామర్లకోట పట్టణంలో బస్ స్టేషన్ ,రైల్వే స్టేషన్, ఆటో స్టాండ్ పబ్లిక్ ట్రాఫిక్ ప్రాంతాలు మరియు పరిసర ప్రాంతాలలో బిక్షాటనలో ఉన్న బాలలను, వీధి బాలలను గుర్తించుట కొరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో 6 గురు బిక్షాటన తల్లిలుతో చేస్తున్న బాలలను గుర్తించడం జరిగింది. ఈ యాచక వృత్తిలో ఉన్న తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చి బిక్షాటన చేయడం నెరమని అలా చేయడం పిల్లల బాల్యాన్ని చిదిమేయడమే అవుతుందని ఇలా చేయడం వలనే కలిగే దుష్ఫలితాలును వివరించి మరల ఇలా పునరావృతం అయితే బాలల న్యాయ చట్టం సెక్షన్ 76(1) ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని వారు వద్ద నుండి లిఖిత పూర్వకంగా అంగీకార పత్రం తీసుకోవడం జరిగింది. చైల్డ్ బెగ్గింగ్ డ్రైవ్ ముగిసిన అనంతరం సామర్లకోట రైల్వే స్టేషన్ లో బాలల అక్రమ రవాణా, బాలలను వేదింపులకు గురిచేసిన , బాలలు భిక్షాటన చేస్తూ కనిపించినా వెంటనే బాలల సంరక్షణ కేంద్రాలకు లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత సేవ నెంబరు కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి బాలల సంరక్షణాధికారులు కె. శ్రీనువాస్ జె.విజయ, సుధాకర్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బి. శ్రీనువాస్, చినబాబు మరియు దుర్గ భవాని,లేబర్ డిపార్ట్మెంట్ నుండి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవి, విద్యాశాఖ ఎంఈఓ 2 పుల్లయ్య, క్రాఫ్ట్ ఎన్జిఒ సిబ్బంది, సామర్లకోట ఆర్పీఎఫ్ మరియు జి ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కమిషనర్ వెనుక బ్యానర్ పట్టుకు నిలుచున్న బాలిక

- వీధి బాలల దినోత్సవ కార్యక్రమంలో ఘటన

పిఠాపురం,మేజర్న్యూస్ : లేబర్ కమిషనర్ వెనుక బ్యానర్ పట్టుకుని నిలుచున్న బాలిక ఫొటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటన పిఠాపురం పట్టణంలో చోటుచేసుకుంది. అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా..శుక్రవారం స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో..లేబర్ కమిషనర్ బుల్లి రాణి పాల్గొన్నారు. అక్కడి వారిని ఉద్దేశించి"పిల్లలతో పనులుచేయించిరాదని" ప్రసంగించారు. కానీ ఆమె వెనక బ్యానర్ పట్టుకుని నిలుచున్న ఆమె ఒక బాలిక అని మర్చిపోయారు. పిల్లలతో పనులు చేయించరాదు అన్న సూక్తి మాటల్లోనే కాదు ఆచరణలో కూడా చూపించి ఉంటే బాగుండేది అన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఆ విధంగా బాలికతో బ్యానర్ పట్టించి ఆమె వెనుక నిలుచుండబెట్టడం వెనక ఏదైనా సందేశం ఉన్నదా అన్నది వారే చెప్పాలి.

వ్యక్తిగత గృహాలు నిర్మాణం కొరకు 190 దరఖాస్తులు ..

- హౌసింగ్ ఏఈ సురేష్ కుమార్

సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో వ్యక్తిగతంగా ఇల్లు నిర్మించుకునేందుకు 190 దరఖాస్తులు వచ్చినట్లు సామర్లకోట అర్బన్ హౌసింగ్ ఏఈ వైవీపీ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం లో హౌసింగ్ ప్రాజెక్టులో వ్యక్తిగత గృహ నిర్మాణ నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు కానున్నాయని చెప్పారు వీటిని నిమిత్తం ప్రస్తుతం వాటిని ఆన్లైన్ ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. గతంలో జగనన్న కాలనీ కింద సామర్లకోట పట్టణానికి 3613 గృహాలు మంజూరు గాక వాటిలో 1888 గృహాలు ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు.

ప్రస్తుతం 1022 గృహాలు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు గతంలో మంజూరైన ఇళ్లకు లక్షా ఎనభై వేలు మాత్రమే రుణాలు లభిస్తుందని తెలిపారు అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో 2 లక్షల 50 వేలు హౌసింగ్ గృహ నిర్మాణం కొరకు రుణాలు మంజూరు కావాలని చెప్పారు. ప్రస్తుతం ఆన్లైన్ జరుగుతుందని తెలిపారు. ఇంకా జగనన్న కాలనీలో 703 ఇళ్లు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ఇల్లు మంజూరు అయిన వెంటనే పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ద్వారా జిల్లా హౌసింగ్ అధికారులు ఆదేశాల మేరకు శంకుస్థాపన చేయిస్తామని తెలిపారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ అంగీకారం

- ఆలయాన్ని పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు

- జాతీయరహదారి ఉపరితలానికి 5 అడుగుల లోతులో ఆలయం

పెరవలి, మేజర్ న్యూస్ : అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబర జాతీయ రహదారి ప్రక్కన సుమారు ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని లక్షలాది మంది భక్తులు దర్శించుకునేవారు. అయితే కాలక్రమేణా ఆలయం ప్రక్కనే ఉన్న జాతీయ రహదారిని నాలుగు లైన్ల జాతీయ రహదారిగా విస్తరించడం వలన జాతీయ రహదారి ఎత్తు పెంచడం వలన జాతీయ రహదారి ఉపరితలం కంటే 5 అడుగుల లోతు పల్లంగా ఆలయ ప్రాంగణం ప్రస్తుతం చేరుకుంది. దాంతో భారీ వర్షాలు వచ్చినప్పుడు ఆలయ ప్రాంగణం అంతా వర్షపు నీటితో నిండి అందరికీ ఇబ్బందికరంగా మారుతుంది అది కాక గత కొన్నేళ్లుగా ఆలయం కూడా శిథిలావస్తకు చేరుతుంది. ఈ పరిస్థితుల్లో ఇక్కడ ఆలయ కార్యనిర్వహణాధికారిగా పనిచేయుచున్న మీసాల రాధాకృష్ణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఆలయ పరిస్థితిపై నివేదికలు ఇవ్వడంతో ఈ ఆలయం పునర్నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి ఆదేశాలు వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయపుననిర్మాణం కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు జనవరి 30వ తేదీ గురువారం అన్నవరప్పాడు గ్రామానికి వచ్చి ఆలయ అధికారులు, అర్చకులు, భక్తుల సమక్షంలో ఆలయాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆలయ పునర్నిర్మాణంకి దేవాదాయ శాఖ నుండి ఆదేశాలు వచ్చాయని అందుకు సంబంధిత పనులకు అంచనాలు వేయడానికి తాము వచ్చామని తెలియజేశారు. ఇక్కడ అధికారుల నివేదికలు కూడా పరిశీలిస్తున్నామని ఆలయాన్ని పూర్తిగా పరిశీలించి పూర్తి అంచనాలు తయారు చేయనున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ, సిబ్బంది జగన్, బాబి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

టిజి భరత్‌కి ఘన స్వాగతం

ధవళేశ్వరం,మేజర్న్యూస్ : పరిశ్రమల పనితీరు వాటి పరిశుభ్రతను పర్యవేక్షించడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి వర్యులు టిజి భరత్‌ను ఉమ్మడి కూటమి ప్రభుత్వ నాయకులు విజ్జనశివ, నాగేశ్వర రావు,బండి కుమార్,ఒల్లిపల్లి వినోద్ స్వాగతం పలికారు.

వరదల్లో సేవాలాందించిన మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

సామర్లకోట,మేజర్న్యూస్:విజయవాడలో వరదల సమయంలో ఉత్తమసేవలు అందించిన పారిశుధ్య సిబ్బందికి రెండు జతల యూనిఫారాలను మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊభా జాన్ మోసెస్‌లు అందజేశారు. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో జరిగిన విజయవాడ వరదల సమయంలో సామర్లకోట మున్సిపాలిటీ నుంచి 32మంది పారిశుధ్య కార్మికులు వెళ్లి ఉత్తమ సేవలను అందించిన కారణంగా వారికి రెండేసి జతలు చొప్పున పారిశుధ్య విధులకు ఉపయోగించే దుస్తులు, ఆప్రన్‌ను అందిస్తున్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా కార్మికులకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌ల చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు నేతల హరిబాబు, సేపేని సురేష్, కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్య శోభాయమానంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శుక్రవారం దివ్య శోభాయమానంగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలచే సహస్ర కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య సంఘం నాయకులు కొల్లేపర వెంకటేశ్వరరావు అంజనీ దేవి దంపతులు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ హోమగుండా అగ్ని ప్రతిష్టాపన హోమం ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మట్టే ప్రసాద్, కోశాధికారి తుమ్మలపల్లి నాగ రమేష్, ఎంబిఎస్ ప్రసాద్ (దత్తుడు), నాలం శ్రీనివాస్ , సత్యవరపు రంజిత్, కక్కిరాల నాగేశ్వరరావు, కాకి అనిల్ సూర్య, కొత్త మాసు వాసు, దేవత కృష్ణ ప్రసాద్, కొత్త సోమయ్య, సత్యవరపు గురునాథ్, సత్యవరపు భరత్, తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎస్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జా సంస్కృతి తీసుకురావద్దు

– మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి హెచ్చరిక

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాడు జంక్షన్ వద్ద ఉన్న మల్లిడి శ్రీనివాసరెడ్డి సైట్‌ని మండపేట నుంచి కొంతమంది రౌడీలు కబ్జా చేసి ఆ సైట్లో గత నాలుగు రోజులుగా ఉంటున్నారన్న విషయం తెలుసుకుని మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం కొత్తపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆ సైట్ దగ్గరికి వెళ్లి కబ్జా చేసే వ్యక్తులు వేసిన టెంట్లు మరియు గ్రీన్ మ్యాట్లు అన్ని తొలగించారు. అక్కడికి వచ్చిన పోలీసు అధికారులు అడ్డుకోగా వారిని ఈయన నిలదీశారు. ఆయన మాట్లాడుతూ కోర్టు సివిల్ కేసు దావాలో ఉండగా పోలీసులు జోక్యం చేసుకోవడం తప్పు అని చెప్పారు. అలాగే అక్కడి నుంచి నడుచుకుంటూ రావులపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు వస్తురన్న విషయం తెలుసుకుని ఇంచార్జి డిఎస్పీ టిఎస్ఆర్‌కె ప్రసాద్ రావులపాలెం స్టేషన్‌కు చేరుకున్నారు. నాయకులు, కార్యకర్తలతో స్టేషన్ కు చేరుకున్న జగ్గిరెడ్డి డిఎస్పీకి జరిగిన ఉదంతాన్ని వివరించి వారికి పోలీస్‌లు కొమ్ముకాస్తున్నారా? అని ప్రశించారు. అనంతరం పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేసారు. తదుపరి రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రావులపాలెంలో ఎన్నడూ ఈ సంస్కృతి లేదని, ఈ సంస్కృతిని ప్రోత్సహించేవారు ఎవరైనా సరే వారి మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే సూపర్ సిక్స్ అనేది ఒక బూటక అబద్ధమని, అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు వేసిన పన్నాగంలో భాగమే ఈ సూపర్ సిక్స్ అన్నారు. ప్రజలందరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

అని, అలాగే ప్రతి పథకం పేదవాడి వరకు అందేందుకు మా పార్టీ కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మంత్రిగొల్లపల్లి సూర్యారావు, ఆముదా మాజీ చైర్మెన్ గొల్లపల్లి డేవిడ్ రాజు,ముత్యాల వీరభద్రరావు, బొక్క వెంకటలక్ష్మి, కర్రీ నాగిరెడ్డి,గోపాలపురం సర్పంచ్ సబ్బితి మోహన్‌రావు, మగాపు చక్రవర్తి, సునీల్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, చిర్లఅభిమానులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

కిశోరి వికాసంపై శిక్షణ- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ పిడి విజయకుమారి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక మున్సిపల్ సెంటర్ నందు గల డా.బి.ఆర్.అంబేద్కర్ కళ్యాణ మండపం నందు శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష అధ్యక్షతన కిశోరి వికాసంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం వెల్ఫేర్ అసిస్టెంట్లకు, ఎఎన్ఎంలకు, మెప్మా సిబ్బందికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ పిడి విజయకుమారి, పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, ఎస్సై వి.మౌనికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి విజయకుమారి మాట్లాడుతూ లింగ వివక్షత, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతు స్రావం, లైంగిక వేధింపుల నుండి రక్షణ, బాల్య వివాహాలను అరికట్టడం, మానవ అక్రమ రవాణా, ఆత్మరక్షణ, నైపుణ్యం, ఉపాధి, మొదలగు వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.కిరణ్, కె.శ్రీనివాస్, డి.సి.పి.ఓ.సి. సిహెచ్.వెంకట్, తదితరులు శిక్షణ ఇచ్చారు. సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఉమాదేవి, చంద్రకళ, పి.వి.రమణమ్మ, సిహెచ్.వెంకటలక్ష్మీ, మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ, సిఓలు శ్రీదేవి, నర్గీస్, పలువురు వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్స్, సచివాలయ మహిళా సంరక్షణ శిబ్బంది, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు.

ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, చైర్మన్ ఐవి రోహిత్, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– జిల్లా స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ సగిలి షాన్మోహన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కోర్టు హాలు నందు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, మరియు డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణహత్యలను నివారించడంతోపాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు డెకాయ్ ఆపరేషన్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. నరసింహ నాయక్ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, జిల్లా స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన 157 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నెల నుండి జనవరి నెల వరకు 38 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 316 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టే నిమిత్తం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కేంద్రాలకు ఫ్లెక్స్ బ్యానర్ ఇవ్వడానికి కమిటి ఆమోదం తెలిపినది. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఒక న్యూ రిజిస్ట్రేషన్, ఒక రెన్యువల్ మరియు ఒక యాడింగ్ అఫ్ మెషిన్, ఒక యాడింగ్ అఫ్ ఎంప్లాయ్‌కి సంబంధించి ఈ కమిటి మీటింగ్‌లో ఆమోదం తెలిపినారు. సమావేశంలో డి.ఎల్.ఎ.టి.ఒ డా. ఆర్.రమేష్, డీఐవో డా. కె.వి.సుబ్బరాజు, డి.సి.హెచ్.ఎస్. డా.ఎస్.స్వప్న, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఒ. డా.పి.సరిత, పి.ఈశ్వరుడు, సి.ఐ., డి.సి.ఆర్.బి., స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు, కారణం వెంకటేశ్వరరావు, ఎస్.అప్పల నాయుడు, ఎం.డి. సఫురా, డి. నాగబాబు, పబ్లిక్ ప్రోసిక్యుటర్, పి.ఆర్.ఒ. ఎస్.అజయ్, జి.జి.హెచ్. నుండి వచ్చిన హెచ్.ఒ.డి.లు, రేడియాలజీ, పిడియాట్రిక్, గైనిక్, పేథాలజీ డిపార్టుమెంటు డా. కె.ఎస్.సునీత, డా.బి.రాంబాబు, డా.సి.హెచ్.మాధురి, డా.టి.శ్రీధర్ డా.ఎస్.నందిశ్వరి మరియు డెమో సిబ్బంది పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం, వీడ్కోలు

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ : రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవీ విరమణపొందిన కాకూరు వరలక్ష్మికి పాఠశాల సిబ్బంది, వివిధ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వి గోపాల కృష్ణ పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ కాకూరు వరలక్ష్మి కి ఘనంగా సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి ఉద్యోగ రీత్యా అనేక ప్రభుత్వ సంస్థలలో పనిచేసి పదోన్నతి పై ఈ పాఠశాలకు వచ్చి తాను చదివిన పాఠశాల లోనే పదవీ విరమణ పొందడం ఎంతో అదృష్టమన్నారు. మండల టిడిపి ప్రెసిడెంట్ పెద్దిరాజు, పిఎంసి చైర్మన్ ఎం శ్రీనివాస్ వరలక్ష్మి సేవలను కొనియాడారు. అనంతరం ఆమె పనిచేసిన పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, బోధనేతర తసిబ్బంది వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, బందువులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పుష్ప గుచ్చాలు అందజేసి దుసాలు వాళ్ళతో ఘనం గాసన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓకారం సత్యనారాయణదొర, ఉపాధ్యాయులు చప్పా వి వి ఎస్ మూర్తి , టీ బోజ్జయ్య, సి హెచ్ శివ కృష్ణ, ఎం కొండబాబు ,ఉదయ్, పోసిబాబూ, సత్యంబాబు, వెంకట రమణ , జయలక్ష్మి, ఏసు కుమారి,రాజమ్మ, గంగాభవాని, ఎస్ అప్పారావు, పాల్ బాబు, ప్రసాదరెడ్డి,ఎఅప్పారావు,ఆశా ప్రెస్కిళ్లా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం శ్రీ దేవీ ఆలయం వద్ద శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలోని సంత మార్కెట్ దేవి గుడి సెంటర్ లో శ్రీ కనకదుర్గా అండ్ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీయజ్ఞ సూర్యసాయి కిరణ్, మంతా సత్యనారాయణ సిద్ధాంతి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరంలోని ఆర్య వైశ్యులు, గ్రామ భక్తులు అమ్మవారికి సారె సమర్పణతో గ్రామోత్సవం తొలుత ప్రారంభించారు. అనంతరం మహిళా భక్తులతో ప్రత్యేక సామూహిక కుంకుమ పూజలు, అభిషేకములు జరిపించారు. అనంతరం భక్తులకు ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వేంకటేశ్వరరావు, రంపచోడవరం విశ్వహిందూ పరిషత్ కార్యవర్గం, సమరత ఫౌండేషన్ వారు, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి కోఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి, ఎస్ఎస్ఎఫ్ సంస్థ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొదటిసారిగా వాసవీ మాతా అమ్మవారి కార్యక్రమాన్ని ఘనంగా ఆర్య వైశ్య సంఘం వారు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు.

మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పై కేసు నమోదు ?

రావులపాలెం, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపై రావులపాలెం పోలీస్‌లు కేసు నమోదు చేసినట్లు సమాచారం. గత నాలుగు రోజులుగా ఒక స్థల వివాదంలో జరిగిన ఘటనలో ఇరువర్గాలు ఒకే సామజికవర్గానికి చెందిన వారు కావడంతో ఇరువురు పెద్దలు స్టేషన్‌లో సమస్యను పరిష్కరించుకొంటాము అని హామీ ఇవ్వగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ సరేనన్నారు. ఈ విషయంలో ఇరువర్గాలు ఎటు తేల్చుకోలేదు.

ఇదిలా ఉండగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తన అనుచరగణంతో ఒక వర్గంవారితో వివాద స్థలంలో అడుగెట్టి అక్కడ రెండవ వర్గంవారు ఏర్పాటు చేసిన టెంట్‌లు ఇతరత్రా సామాన్లు తొలగించారు.

ఐతే రెండవ వర్గం వారు స్థలం మాదే అని మాకు చెందిన స్థలం అని కోర్ట్‌లో వేసింది కూడా వీరే ఐనప్పటికీ ఏ విధమైన అనుమతులు లేకుండా ఆ స్థలంలోకి జగ్గిరెడ్డి దౌర్జన్యంగా ప్రవేశించారనేది మొదటి ఆరోపణ కాగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తుతుంది అని రావులపాలెం సీఐ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినా వారిని తోసేసి సైట్‌లోకి ప్రవేశించడం, వారి విధులకు ఆటంకం కల్పించడం, అలాగే ఏ విధమైన అనుమతులు లేకుండా రావులపాడు వివాదాస్పద స్థలం నుండి జాతీయ రహదారిపై తన అనుచరగణంతో నడుచుకుంటూ రావడంతో ప్రయాణికులకు ఆటంకం కలిగింది అనేదానిపై కూడా కేసు నమోదు చేస్తూనట్లు తెలుస్తుంది.

సిఆర్పిఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్

చింతూరు, మేజర్ న్యూస్ : సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జి/228 228 బియన్ ఆధ్వర్యంలో సుక్మా జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత గ్రామ పంచాయతీ అయిన బండాకు చెందిన ముర్లిగూడ గ్రామంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. మావోయిస్టుల నిర్మూలన తన కర్తవ్యంతోపాటు, గ్రామస్తుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం కృషి చేస్తున్నారు.

228 సిఆర్పిఎఫ్ కమాండెంట్ లతీఫ్ కుమార్ సాహు ఆధ్వర్యంలో, మురళీగూడ క్యాంపులో 2025 సంవత్సరపు మొదటి సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు, ఇందులో భాగంగా, మురళీగూడ, మంగళగూడ, బండ, ఇట్కల్ ప్రజలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. బండ పంచాయతీలో ఈ సందర్భంగా గ్రామీణ మహిళలకు చీర, కుండ, హండీ, సోలార్ లాంతరు, పురుషులకు లుంగీ, టవల్‌తో పాటు గడ్డపార, గైటీ, వాటర్ డ్రమ్ములను రైతులకు, పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్, ప్లేట్, గాజులు పంపిణీ చేశారు. మురళీగూడ, మంగల్‌గూడ, బండ, ఇట్కల్ సమీప గ్రామాలకు చెందిన సుమారు 250 మంది గ్రామస్తులకు వాలీబాల్, క్రికెట్ బ్యాట్‌లు, టెలివిజన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 228వ కార్ప్స్ కమాండెంట్, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ లతీఫ్ కుమార్ సాహు, డిప్యూటీ కమాండెంట్ అమిత్ అతుత్, అజిత్ కుమార్ సింగ్, జి/228 గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్, సహాయ కమీషనర్ పాపారావు, బండ పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి పాఠశాల యక్ష మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : లుగుమిల్లిలో వేంచేసి ఉన్న జగదాంబ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని జనసేన క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అధ్యక్షతన ఆలయ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జగదాంబ తల్లి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గౌరవ సభ్యులుగా మాజీ జడ్పిటిసి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఆలయచైర్మన్ గా చిర్రి వెంకటేశ్వరావు, వైస్ చైర్మన్ గా కొండపల్లి ప్రసాద్ రావు,కోలా మధు, కార్యదర్శులుగా కుందేటి సత్యనారాయణ,ధార మధు ఉప కార్యదర్శులుగా నారగాని నరేంద్ర,పాలోజి దుర్గ ప్రసాద్ గద్దె సుబ్రమణ్యం నియమించినట్లు ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.

తాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదు

- ఫిల్టరేషన్ ప్లాంట్‌ను వెంటనే వినియోగంలోకి తెండి
- నగరపాలక ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ భావన
- వాటర్‌వర్క్స్‌ను సుమారు గంటపాటు పరిశీలించిన కమిషనర్ భావన
- విక్టోరియా వాటర్ వర్క్స్‌లో ఫిల్టరేషన్ ప్లాంట్ పరిశీలన

కాకినాడ, మేజర్ న్యూస్ : రాబోయే వేసవితో ఎలాంటి తాగునీటి ఇబ్బందులను నగరవాసులు ఎదుర్కోకుండా ఉండేలా ఏర్పాట్లు చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఇంజినీరింగ్ విభాగ ఉన్నతాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ భావన శుక్రవారం ఉదయం విక్టోరియా వాటర్ వర్క్స్ ఆవరణలో ఉన్న తాగునీటి ఫిల్టరేషన్ ప్లాంట్‌ను పరిశీలించారు.

వాటి పనితీరు ఎలా ఉన్నదీ సుమారు గంట పాటు గమనించారు. నీటిని ఎలా శుద్ధి అవుతోంది? నీటి స్వచ్ఛత, ఫిల్టరేషన్ బెడ్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కొన్నాళ్లకు పనిచేయకుండా ఉన్న ఫిల్టరేషన్ ప్లాంట్‌ను వెంటనే అందుబాటు లోకి తేవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ మత్స్యరాజు, డీఈ ఫణి తదితరులు కమిషనర్ భావనకు అక్కడున్న పరిస్థితులను వివరించారు.